తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శుక్రవారం
23 ఆగస్టు 2024 | పేజీలు : 08

## డివిజన్ అభివృద్ధిపై మేయర్‌కు వినతి

### చెరువులను అదునికరించాలని కోరిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్ ఆగష్టు 22, (జనం సాక్షి)**



అల్వాల్ డివిజన్ లోని సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం జీహెచ్ ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన సచివాలయ కమిటీ సమావేశానికి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి హాజరయ్యారు. మేయర్ విజయ లక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలిలకు వినతి పత్రం అందజేశారు. సత్యమ్మ నగర్, మల్లారెడ్డి కాలనీ ముంపునకు గురికాకుండా పశ్చిమ వెంకటాపురం వద్ద బాక్స్ డ్రెయిన్ ఏర్పాటు చేయాలని కోరారు. అల్వాల్ డివిజన్‌లోని రెండు చెరువుల గురించి చర్చించి సుందరీకరణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## భావితరాలకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### కమిషనర్ ప్రదీప్ కుమార్

**రాజేంద్రనగర్,ఆగస్టు22 (జనంసాక్షి)**



పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర కీలకమని, ప్రతి మనిషి జీవితంలో కనీసం ఐదు మొక్కలు ఐనా నాటి భావితరాల మనుగడకు తోడ్పాటు అందించాలని మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన 13వ వార్డు లక్ష్మి నగర్ కాలనీ లోని బటర్ ఫ్లై పార్క్ యందు వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కమీషనర్ ప్రదీప్ కుమార్, స్థానిక కౌన్సిలర్ శ్వేత రవి కాంత్ రెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పార్కులు, కాళీ ప్రదేశాలను ఇప్పటికే గుర్తించామని త్వరలో ఆ ప్రాంతాలలో వందల సంఖ్యలో మొక్కలు నాటుతామని, ప్రతి ఒక్కరి జీవితంలో మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేత రవి కాంత్ రెడ్డి, డిఈ దివ్య జ్యోతి, ఎఇఇ సంజయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందే



- **ఆరు గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు బిఆర్ఎస్ఎస్ పార్టీ పోరాడుతుంది**
- **బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**చేవెళ్ల,ఆగష్టు 22 (జనంసాక్షి)**



గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు బిఆర్ఎస్ఎస్ పార్టీ ప్రజల తరుపున పోరాడుతుందని, రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసింది అంటూ రైతు నిరసన దీక్ష కార్యక్రమని ఏర్పాటు చేశారు. ఈ దీక్ష కార్యకమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజి మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ శంభి పూరి రాజు, స్వామిగౌడ్, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు. మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుంచి సభ ప్రాంగణం వద్ద భారీ ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొట్ట మొదటి సంతకం రుణమాఫీ పైనే పెడతాను అని అన్నారు. రైతులను ఋణం తీసుకొని వాళ్ళు వెళ్లి తీసుకోండి అని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. సోనియా గాంధీ మీద ఒట్టు వేసి మాటతప్పారు. లంకె బిందులు ఉన్నాయి అనుకున్న లేవు అన్నారు. ఎవరు లంకె బిందులు వెతుకుతారు అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రుణమాఫీ చేస్తానని వాయిదాలు వేస్తూ జనాలను మోసం చేస్తున్నారని అన్నారు. డిసెంబర్ లో రేవంత్ రెడ్డి 49 వేయిల కోట్లు రుణమాఫీ అన్నాడు. మిగతా2లో

## వ్యవసాయం చేసే రైతులందరికీ రుణ మాఫీ ఇవ్వాలి..!



**దోమ ఆగష్టు 22(జనం సాక్షి)**

షరతులు లేకుండా వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేయాలని కోరుతూ దోమ మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం జరిగింది. కేటీఆర్ పిలుపు మేరకు దోమ మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రైతులు పార్టీ నాయకులు పెద్ద యెత్తున పాల్గొని ఎస్బిఐ బ్యాంక్ ముందు రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని మాఫీ వచ్చిన రైతుల ఖాతాల్లో బ్యాంకర్లు నగదు జమచేయడం లేదని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డ్ ప్రామాణికం కాకుండా రెండు లక్షల ఋణాలు మాఫీ చేయాలని బీ అరెస్ నేతలు మల్లేశం, లక్ష్మయ్య, రాములు, ఆంజనేయులు, లు పేర్కొన్నారు. బ్యాంక్ నుండి రైతులతో బస్టాండ్ దగ్గర ర్యాలీగా వెళ్లి రోడ్ పై రైతులు నేతలు బై ట యించారు. అనంతరం సీఎం దిష్టి బొమ్మను దగ్దం చేశారు కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ అన్ని గ్రామాల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ఆకస్మికంగా అడిషనల్ కలెక్టర్ పర్యటన



**రాజేంద్రనగర్, ఆగస్టు22 (జనం సాక్షి)**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గురువారం ఆకస్మికంగా పర్యటించిన రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్. కార్పొరేషన్ పరిధిలోని దర్గా ఖలీజ్ ఖాన్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కోసం 3 టీంలను ఏర్పాటు చేశామని టీం 1-వాణి టిపిఎస్ టీం 2 రాజ్ కుమార్ ఎఇఇ టీం 3-మేనేజర్ మంజులత ఈ టీంలతో ఎల్ఆర్ఎస్ దరఖాస్థుల పరిశీలనను త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపిఎస్ వాణి ,ఎఇఇ రాజకుమార్, సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, విశ్వమోహన్, చైన్ మెన్ రాజు పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందే

జనవరిలో 40 వేయిల కోట్లుని మాట మర్చిండు. రుణమాఫీ చేస్తాను అని దేవుళ్ళ మీద ఓటు వేసి మాట తప్పిండుఅన్నారు. నిండు శాశనసభలో చేవెళ్ల చెల్లమ్మ అయినా సబితాఇంద్రరెడ్డిని అవమానించిండనీ అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ జరిగింది అనే మాటలో నిజంఉంటే దమ్ముఉంటే మీ సొంత ఊరిలోని రైతుల వద్దకు వెళ్దాం ఎలాంటి సెక్యూరిటీ లేకుండా మీరు రండీ నేను వస్తాను రుణమాఫీ జరిగింది అని రైతులు చెప్పితే అక్కడే నా రాజీనామా ఇచ్చి వెళ్ళిపోతానని దమ్ముంటే రేవంత్ రెడ్డి నా సవాల్ స్వీకరించాలన్నారు. చేవెళ్ల రైతులను ఒక్కటే కోరుతున్నా మోసం చేసిన వారిని గల్లా పట్టి అడగాలి అన్నారు. చెప్పి మాట తప్పి మోసం చేస్తుంది రేవంత్ రెడ్డి, రాహుల్గాంధీ అన్నారు. 9నెలలకు మిత్తి ఎందుకు రైతులు ఎందుకు కట్టాలిఅన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 72 లక్షల మంది రైతులకు వర్షం మొదలు కాగానే రైతు బంధు డబ్బులు టింగ్ టింగ్ మంటూ రైతుల ఖాతాలో జామ ఐతుండే అని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే ఏమి తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరరో చెప్పాలన్నారు. రుణమాఫీ కానీ వాళ్ళు ఎమ్మెల్యే గల్ల పట్టి అడగాలిఅన్నారు. కోతలు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. ఎవరు గట్టిగ మాట్లాడితే వారిపై వ్యక్తిగత దాడులు చేస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహని సెక్రటేరియట్లో పెట్టమంటే నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ అనే పేరు ఉన్నత వరకు కేసీఆర్ పేరు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, అవినాష్ రెడ్డి, దేశమళ్ళ ఆంజినేయులు, పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మంగలి యాదగిరి, మాజి వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, దండు సత్యనారాయణ, నర్సింహులు, ఐదు మండలాల మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# రూ.2 లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలి

**తాండూరు అగస్టు 22(జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పై అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో గురువారం తాండూరు ఇందిరా చౌక్ లో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పంజుగుల శ్రీశైల రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ. ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలన్నారు. రైతు బంధు వెంటనే అందించాలిని, రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలన్నారు.కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సలీం, మండలాల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, కోహీర్ శ్రీనివాస్, వీరేందర్ రెడ్డి, రామలింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోహన్ నాయక్

**కుల్కచర్ల, ఆగస్టు 22, (జనం సాక్షి):**

మండల పరిధిలోని చాకల్ పల్లి తండా తండాకు చెందిన యువ నాయకులు నూన్సవత్ మోహన్ నాయక్ బుధవారం సేవలాల్ యువ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు



సేవాలాల్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్ చేతుల మీదగా నియామక పత్రం అందుకు న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గిరిజనుల హక్కులు, విధులు, సమస్యల పరిష్కారం కోసం పోరా డుతానని తెలిపారు.తనపై నమ్మకంతో కట్టబెట్టిన పదవీకి న్యాయం చేస్తానని చెప్పారు. జాతి ఐక్యతకోసం కృతనిశ్చయంతో నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. త్వరలో గ్రామ స్థాయి నుంచి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కమిటీలను వేస్తామని వివరించారు. గిరిజనుల హక్కులు, సమస్యల సాధన కోసం పోరాడుతానని హామీ ఇచ్చారు.

# రైతులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్

**శంషాబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల అనుసారం మండల కేంద్రాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుల దిద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి శంషాబాద్ తాసిల్దార్ కార్యాలయం ముందు గురువారం తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం, డిప్యూటీ ఎమ్మార్వో సంతోష్ కుమార్ కు రైతు రుణమాఫీ పై వినతిపత్రం అందజేశారు. సీనియర్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము తెలంగాణ సచివాలయ ఆవరణలో



రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టింపజేయాలని చూస్తున్నారు. తెలంగాణ గుర్తుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టింపజేయాలని బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ సాధించడానికి ఎంతోమంది మహా నాయకులు ఉద్యమకారులు తమ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించారు. తెలంగాణ అమరవీరులను వదిలిపెట్టి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం శోచనీయమన్నారు. తెలంగాణకు రాజీవ్ గాంధీ ఎలాంటి సంబంధం లేకున్నా తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పాకులాడడం తెలంగాణ అమరవీరులని కించపరచినట్టుగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మొండి పట్టుదలకు పోకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు ప్రతిష్టించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రము వద్ద తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీమతి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, గౌస్ పాషా, రాజేందర్, రాజశేఖర్ గౌడ్, బిక్షపతి యాదవ్, పరంధాములు, విక్కయనాయక్, జిల్లా శ్రీనివాస్, సుధాకర్, గోపాల్, నాగేష్, మురళి, జనార్ధన్, రమేష్, భాస్కర్, జంగయ్య, నరసింహ, కుమార్, నరేష్, కేశవులు, రాజు, శివ జంగయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 7 అంశాలకు ఆమోదం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 22(జనంసాక్షి):

నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 4వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగింది. కమిటీ సమావేశంలో 7 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. నగర అభివృద్ధికి, ప్రజలకు ఉపయుక్తమైన పనులు చేపట్టడంలో కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.

**స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు**

1. నాలుగు లైన్ల బై డైరెక్షన్ ఎలివేషన్ కారిడార్ ఇందిరా పార్క్ నుండి వి ఎస్ టి వరకు ఎన్టీఆర్ స్టేడియం, వి ఎస్ టి మెయిన్ రోడ్ అశోక్ నగర్ జంక్షన్ ఆర్ టి సి క్రాస్ రోడ్డు మీదుగా ఫ్లైఓవర్ పనులు మరియు బాగ్ లింగంపల్లి జంక్షన్ నుండి మూడు లైన్ల బై డైరెక్షన్ ఎలివేటెడ్ కారిడార్, రామ్ నగర్ నుండి బాగ్ లింగంపల్లి వి ఎస్ టి మీదుగా సెకండ్ లెవెల్ ఇండియన్ హు మే పైప్ కో లిమిటెడ్ మరియు వజీర్ సుల్తానా టాబొక్కో వరకు నిర్మించే రోడ్డు పనులకు రివైజ్డ్ అంచనా వ్యయం రూ.565 కోట్లు ప్రతిపాదించారు. అందులో రూ.426 కోట్లు ఖర్చు అయ్యింది. గతంలో మంజూరు అయిన మొత్తం నుండి రూ. 139 కోట్ల రూపాయలకు చెల్లించుట. 2. స్లమ్ ఏరియా లోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో సిఎస్ఆర్ కింద డా విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ కు ఒక సంవత్సర కాలానికి బొల్లారం లోని మోడల్ మార్కెట్ బిల్డింగ్ ను ఇచ్చుటకు, ఒప్పందం చేసుకొనుటకు కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కు అనుమతి. 3. మార్చి 2024 నుండి మే, 2024 వరకు జిహెచ్ఎంసి కి సంబంధించిన ఆదాయ, వ్యయాలు. 4. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) ఆన్ లైన్ పోర్టల్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిన లబ్ధిదారుల వివరాలను అప్లోడ్ చేసిన మెస్సర్స్ కోన ఇ-డేటా సొల్యూషన్స్ ఏజెన్సీకి చెల్లించాల్సిన రూ. 12,38,534 లు. 5. శేరిలింగంపల్లి జోన్ మియర్ గురునాథ్ చెరువు ను సిఎస్ఆర్ కింద అభివృద్ధి, నవీకరణ చేయుటకు మల్లిగా వద్ సంస్థకు ఆరు నెలల కాలానికి జిహెచ్ఎంసి కమిషనర్ ఎంఓయు చేయుటకు. 6. జిహెచ్ఎంసికి సంబంధించిన (15) ఐటీ మాడ్యుల్స్ నిర్వహణ అగ్రిమెంట్ ను (మూడు సంవత్సరాలకు) నవంబర్ 2023 నుండి అక్టోబర్ 2026 వరకు రెన్యువల్ చేస్తూ, రూ.9,88,41,234 లు.7. సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30 వరకు జిహెచ్ఎంసి కార్పొరేటర్ లను మూడు విడతల్లో ఒక్కో విడతకు 50 మంది చొప్పున స్టడీ టూర్ కు తీసుకొని వెళుటకు ట్రావెల్ ఏజెన్సీ ల నుండి కొటేషన్లు



ఆహ్వానించుటకు. ఈ 7 అంశాలకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఉప్పలపాటి శ్రీకాంత్, సబిహ బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, చింతల విజయ శాంతి, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, అధికారులు ఈ ఎన్ సి జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, నళిని పద్మావతి, గీతా రాధిక, యాదగిరి రావు, చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్లు వెంకన్న, రవికిరణ్, ఉపేందర్ రెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, సిసిపి శ్రీనివాస్, చీఫ్ అకౌంట్స్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఎస్ ఇ కృష్ణారావు, సిఈ దేవానంద్, సెక్రటరీ సత్యనారాయణ, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, శానిటేషన్, లేక్స్, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి

## మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు కేబీ రాజు

**కుల్కచర్ల,ఆగస్టు 22(జనం సాక్షి):**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రైతులందరికీ రుణమాఫీ జరగాలని గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నాలు,రాస్తా రోకోలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కుల్కచర్ల మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు కేబీ రాజు, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఏకకాలంలో రెండు లక్షలు మాఫీ చేస్తామని యావత్ రైతాంగాన్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాట తప్పిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజప్ప, సారా శ్రీనివాస్, మొగులయ్య, జి నర్సింలు, మాజీ సర్పంచులు లక్ష్మయ్య, రవీందర్, నాయకులు సత్యనారాయణ, చంద్రయ్య, కంగారి బాలకృష్ణ గౌడ్, కార్యకర్తలు నర్సింలు, యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్తిస్థాయిలో అందరికీ రుణమాఫీ చేయాలి



**కోటపల్లి జనంసాక్షి ఆగస్టు 22:** ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేయడం మానేసి అందరికీ రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో గురువారం కోటపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రుణమాఫీ అందని రైతులతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంద్రాగస్టు కల్లా ప్రతి రైతుకు రుణమాఫీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ 40% మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని, చేయడం చేతకాని అప్పుడు చెప్పడం ఎందుకు అని అన్నారు. రుణమాఫీ వస్తుందని ఆశతో బ్యాంకుల చుట్టూ రైతులు ప్రతినిత్యం తిరుగుతున్నారని, నేడు రుణమాఫీ రాఖీ రోడ్డుపై ఆందోళన కార్యక్రమానికి పూనుకున్నారన్నారు. ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ అందించాలని రైతుల తరఫున ఆయన కోరారు. రుణమాఫీ కోసం రైతులు బ్యాంకుల చుట్టూ వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే.. ముఖ్యమంత్రి రుణమాఫీ చేసాము సంబరాలు చేసుకోండి అని చెప్పడం సిగ్గుగా ఉందని అన్నారు. కెసిఆర్ కుటుంబంపై విమర్శలు మానుకొని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని దేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రజల తరఫున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మండల సర్పంచుల సంఘం మాజీ యర్ నాయకులు మల్లేశం, మాజీ సర్పంచులు రామచందర్, గొడ్డలి మల్లయ్య, రైతులు తదితరులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా మోసం చేస్తుంది



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 ( జనం సాక్షి ) :** రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా మోసం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగానికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మంది రైతులకు కూడా చేయకపోవడం విడ్డూరం అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. రైతులకు ఎన్నికల్లో అనేక హామీలను ఇచ్చి ఇపుడు వాటిని కప్పిపుచ్చుకునేందుకు నాటకం ఆడుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతాంగానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ పి.కృపేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు బూడిద రాంరెడ్డి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, చీరాల రమేష్, కర్నాటి రమేష్ గౌడ్, కిషన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, బహదూర్, ఆకుల యాదగిరి, బద్రీనాథ్, యాచారం సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి, మంగళపల్లి సహకార సంఘం వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మోమిన్ పేట మండల పార్టీ అధ్యక్షుడు డి వెంకట్



**మోమిన్ పేట ఆగస్టు 22( జనం సాక్షి):** రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ బి ఆర్ ఎస్ తరఫున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా బి ఆర్.ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేడాక్టర్ మెతుకు ఆనంద్‌లి ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని నియోజకవర్గ మరియు మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించడం జరిగింది ఆధ్వర్యంలో మోమిన్ పేట మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా నుండి మండల పార్టీ కార్యాలయం వరకు నాయకులు నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు డి వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు, ఒక్కో నాయకుడు ఒక్కోలా మాట్లాడటం చూస్తుంటే వారికి రుణమాఫీ పట్ల ఏమాత్రం అవగాహన లేదని ప్రజలకి స్పష్టంగా అర్థమైందన్నారు.ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని చెప్తుంటే మంత్రులు మాత్రం ఒక్కొక్కరు ఒక్కో మాట చెప్పటంతో రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు.ఓ వైపు ముఖ్యమంత్రి గారు రుణమాఫీ చేసాము సంబరాలు చేస్కోండి అని చెప్తున్నారు, రైతులు రుణాలు మాఫీ కాకా స్వచ్ఛందంగా వ్యవసాయ శాఖ కార్యాలయాల ముందు మరియు బ్యాంకు లా ఎదుట ధర్నాలు చేస్తుంటే అవేవి పట్టని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి పటానికి పాలాభిషేకాలు చేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు ఒకసారి వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి రైతు రుణమాఫీ మీద నిజాలు మరియు బ్యాంకు ల ఎదుట రైతుల గోసలు తెలుసుకుంటే బాగుంటుందని అన్నారురాష్ట్రంలో ఇంకా 40 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ ఫలాలు అందలేదన్నారు.రాష్ట్ర మంత్రులు చెప్పేదానికి రైతు రుణమాఫీకి ఎక్కడ పొంతన లేదన్నారు. ముందు రుణమాఫీ కోసం 49 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పిన కాంగ్రెస్ నాయకులు దాన్ని ఇప్పుడు కేవలం 7500 కోట్లకు సరిపెట్టారని ఈ విషయం స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారన్నారు.తెలంగాణ శాసన సభాపతి గడ్డంప్రసాద్ కుమార్ కు వచ్చిన రుణమాఫీ డబ్బులు రైతులకు ఎందుకు రాలేవని ప్రశ్నించారు. స్పీకర్ రైతు కావచ్చాని స్పీకర్ కు రావోద్దని మేము అనడం లేదని, ఆయన వాపసు ఇచ్చినప్పటికీ రైతులకు కూడా కాంగ్రెస్ చెప్పిన విధంగా రుణమాఫీ చేయాలన్నారుఅసెంబ్లీ ముందు తెలంగాణ విగ్రహం పెట్టాలని బీఆర్ఎస్ ఆలోచిస్తే ఇప్పుడు అక్కడ తెలంగాణకు సంబంధం లేని వ్యక్తి విగ్రహం పెడుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని పేర్కొన్నారు.షరతులు లేకుండా ఒకే దఫాలో రుణమాఫీ చేయాలని పేర్కొన్నారుకేసీఆర్ కుటుంబంపై విమర్శలు మానుకోని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రజల తరుపున పోరాటం చేస్తుందని హెచ్చరించారుఈ కార్యక్రమంలో మండలంలోని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ డి లక్ష్మయ్య పిఏసిఎస్ చైర్మన్ లు విష్ణువర్ధన్ రెడ్డి పి అంజిరెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురై చెరువులో దూకి ఆత్మహత్య

## కేసు నమోదు చేసుకుని దర్యాప్తు :పట్టణ సీఐ సంతోష్ కుమార్



**తాండూరు ఆగస్టు 22 (జనం సాక్షి)** అనారోగ్యానికి గురై మనస్థాపం చెంది చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాండూరు పట్టణం మల్ రెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.గురువారం మృతుడి భార్య కర్నే సంగీత ఫిర్యాదు మేరకు రాజు వయసు 35 సం వృత్తికూలి, కులము ఎస్సీ ,నివాసం మల్రెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు.మృతుడు కర్నే రాజు వయసు 40 సం, కులము ఎస్సీ వృత్తి కూలి నివాసం మల్రెడ్డిపల్లి గత 2 సంవత్సరాల నుండి తాగుడు భానిసై పక్షవాతంతో బాధపడుతు ఎలాంటి జీవనోపాధి లేక ఇంటి వద్దనే ఉంటూ తరచూ బాధపడుతుండేవాడని, అదే విషయంలో తీవ్ర మనస్తాపానికి గురై బుధవారం 21వతేది 10 గంటలకు ఇంట్లో నుండి వెళ్లి పోయి మల్రెడ్డిపల్లి గ్రామ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నాడని ధరకాస్తులో పేర్కొన్నారు.ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# మణికొండ మున్సిపాలిటీలో కొనసాగుతున్న కూల్చివేతలు



**రాజేంద్రనగర్, ఆగస్టు22 (జనం సాక్షి)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై మున్సి పల్ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. గురువారంమణికొండ మున్సిపల్ పరిధిలోని నెక్నాంపూర్, పాషా కాలనిలో అనుమతి లేకుండ అనధికారికంగా నిర్మించిన , 5,6వ అంతస్తులను కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ దగ్గర ఉండి కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అనుమతుల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలనిపర్మిషన్ ఒకలా తీసుకొని నిర్మాణాలు ఇష్టానుసారంగా చేపడుతున్న వాటిని గుర్తించామని ఇక వాటి భరతం పట్టడమే తరువాయి అని హెచ్చరించారు. అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత దంత, కంటి వైద్య శిబిరం

**ఎల్బీనగర్ ఆగస్టు22, (జనం సాక్షి)**లయన్స్ క్లబ్ సాధికారిక నిర్మాణాల్లో లైన్స్ క్లబ్ కొత్తపేట, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ విజయ రంగా ఆధ్వర్యంలో దిల్సుక్నగర్ లో గల హైందవ డిగ్రీ, పీజీ కళాశాల నందు అస్త్ర డెంటల్ క్లినిక్ సమక్షంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరాన్ని లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ కె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ చంద్రశేఖర్, జితేంద్ర దేవి, లయన్ డాక్టర్ నరేషన్,, ఆప్టికల్స్, కళాశాల ప్రిన్సిపల్ ప్రియు తదితరులు పాల్గొనడం జరిగింది

# పిరంపల్లి గ్రామంలో వైద్య శిబిరం కొనసాగింపు

**కోరుకుంటున్న కల్తీకల్లు బాధితులు**

**40 కి చేరిన కల్తీకల్లు బాధితుల సంఖ్య**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్**



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 22 (జనం సాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ పీరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును సందర్శించారు. గత మూడు రోజులుగా గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలో కల్తీకల్లు తాగి అనారోగ్యానికి గురి అయిన రోగులు క్రమంగా కోలు కుంటున్నారని తెలిపారు. నేడు గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో 38 మందికి ప్రాథమిక చికిత్సలు చేయడం జరిగింది. వారిలో 11 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించడం జరిగింది. ఇద్దరినీ వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి రేఫర్ చేయడం జరిగినది. గ్రామంలో కేసులు పూర్తిగా తగ్గేంతవరకు హెల్త్ క్యాంప్ కొనసాగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ కూడా చిన్న చిన్న జాగ్రత్తలు పాటించినట్లయితే అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, రోడ్లపై బహిరంగంగా లభించే చిరుతిళ్లు తినరాదని, తినే ఆహార పదార్థాల పైన మూతలు పెట్టి ఉంచాలని, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని తెలిపారు. భోజనానికి ముందు మరియు మలవిసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు ఎవరు అధైర్య పడకుండా ఏమాత్రం అనారోగ్యంగా అనిపించినా వెంటనే గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు లో చూపించుకోవాలని తెలియజేశారు. హెల్త్ క్యాంపులో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే జిల్లా ఆసుపత్రికి తరలించడానికి 108 సేవలను వినియోగించుకోవాలని పి హెచ్ సి వైద్యాధికారిని ఆదేశించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ తెలిపారు.



# ఇది కొర్రీల రుణమాఫీ ఆంక్షలు లేకుండా అందరికీ అందాలి

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్






**వికారాబాద్‌జిల్లాబ్యూరో,ఆగస్టు22(జనంసాక్షి):** రుణమాఫీ కి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చారు గురువారం జిల్లా లోని అన్ని నియోజకవర్గ మరియు మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించడం జరిగింది అలాగే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాం గ్రెస్ పార్టీ నాయకులకి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు, ఒక్కో నాయకుడు ఒక్కోలా మాట్లాడటం చూస్తుంటే వారికి రుణమాఫీ పట్ల ఏమాత్రం అవగాహన లేదని ప్రజలకి స్పష్టంగా అర్థమైందన్నారు. ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని చెప్తుంటే.. మంత్రులు మాత్రం ఒక్కొక్కరు ఒక్కో మాట చెప్పటంతో రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. ఓ వైపు ముఖ్యమంత్రి రుణమాఫీ చేసాము సంబరాలు చేస్కోండి అని చెప్తున్నారు, రైతులు రుణాలు మాఫీ కాకా స్వచ్ఛందంగా వ్యవసాయ శాఖ కార్యాలయాల ముందు బ్యాంకు లా ఎదుట ధర్నాలు చేస్తుంటే అవేవి పట్టని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి పటానికి పాలాభిషేకాలు చేస్తున్నా రని మం డిపడ్డారు. కాంగ్రెస్ నాయ కులు ఒకసారి వ్యవసాయ శాఖ కార్యాల యానికి వెళ్లి రైతు రుణమాఫీ మీద నిజాలు మరియు బ్యాంకు ల ఎదుట రైతుల గోసలు తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇంకా 40 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ ఫలాలు అంద లేదన్నారు. రాష్ట్ర మంత్రులు చెప్పేదానికి రైతు రుణ మాఫీకి ఎక్కడ పొంతన లేదన్నారు. ముందు రుణమాఫీ కోసం 49 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పిన కాంగ్రెస్ నాయ కులు దాన్ని ఇప్పుడు కేవలం 7500 కోట్లకు సరిపెట్టారని ఈ విషయం స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారన్నారు. తెలంగాణ శాసన సభాపతి గడ్డంప్రసాద్ కుమార్ కు వచ్చిన రుణమాఫీ డబ్బులు రైతులకు ఎందుకు రాలేవని ప్రశ్నించారు. స్పీకర్ రైతు కావచ్చాని స్పీకర్ కు రావోద్దని మేము ఆనడం లేదని, ఆయన వాపసు ఇచ్చినప్పటికీ రైతులకు కూడా కాంగ్రెస్ చెప్పిన విధంగా రుణమాఫీ చేయాలన్నారు. అసెంబ్లీ ముందు తెలంగాణ విగ్రహం పెట్టాలని బీఆర్ఎస్ ఆలోచిస్తే ఇప్పుడు అక్కడ తెలంగాణకు సంబంధం లేని వ్యక్తి విగ్రహం పెడుతామని కాంగ్రెస్ నాయకులు అంటు న్నారని పేర్కొన్నారు. షరతులు లేకుండా ఒకే దఫాలో రుణమాఫీ చేయాలని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై విమర్శలు మానుకోని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రజల తరుపున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ఎండోస్కోపిక్ స్పైన్ వైద్య సేవలకు కేరాఫ్ స్టార్ హాస్పిటల్




**ఖైరతాబాద్, ఆగస్టు22(జనంసాక్షి):** కష్టతరమైన వెన్నెముక శస్త్ర చికిత్సలకి అత్యాధు నిక పరిష్కారాలను అందిస్తూ, స్టార్ హాస్పిటల్స్ సగర్వంగా తన అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సెంటర్‌ను ప్రారంభిం చింది. ఈ నూతన సదుపా యం రోగులకు అధునాతన వెన్నెముక శస్త్రచికిత్స లను డే-కేర్ విధానాలుగా చేయగలుగుతుంది, దీని ద్వారా అధిక-రిస్క్ ఉన్నవారికి మరియు వృద్ధ రోగులకు ఉపయోగంగా కొన్ని రోజుల్లోనే కోలుకోవ చ్చు రోడ్డు ప్రమాదాలు, నిశ్చల జీవనశైలి మరియు పెరుగుతున్న ఊబకాయం రేట్లు కారణంగా ప్రజలు అధికంగా వీపు మరియు వెన్నెముక సమస్యలని ఎదుర్కొం టున్నారు. గురువారం బంజారాహిల్స్ స్టార్ అసువత్రి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. స్టార్ హాస్పిటల్స్‌లో 83 ఏళ్ల వృద్ధుడు వేమా రెడ్డికి ఈ సంచలనాత్మక శస్త్రచికిత్స ద్వారా ఈ అడ్వాన్స్‌డ్ ఎండోస్కోపిక్ స్పైన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగి వేమ రెడ్డి మాట్లాడుతూ.. నాకు ఈ నొప్పితోనే జీవించాల్సి ఉంటుందని నేను భావించాను అన్ని ఆశలు వదిలేశాను. ఒకసారి స్టార్ హాస్పిటల్స్‌లో వెన్నుముక శస్త్రచికిత్స చేయించుకున్న నా స్నేహితుడి ని కలిశాను ఆ తర్వాత డాక్టర్ విశ్వక్ సేన రెడ్డిని సంప్రదించాలని నిర్ణయించుకున్నాట్టు తెలిపారు .అతను విధానాన్ని వివరించినప్పుడు, నాకు కొంత నమ్మకం వచ్చింది ఆ తరువాత శస్త్రచి కిత్సకు అంగీకరించాను. శస్త్రచికిత్సకు గురైన తర్వాత, వెంటనే నాలో చైతన్యం వచ్చినప్పుడు నా నొప్పి నెమ్మదిగా తగ్గిందని తెలిసి ఆశ్చర్య పోయాను అని చెప్పారు. అనంతరం స్టార్ హాస్పి టల్స్‌లో ప్రముఖ వెన్నుముక శస్త్రవైద్యుడు డాక్టర్ విశ్వక్ సేన రెడ్డి మాట్లాడుతూ.. రోగులలో చాలా మంది శస్త్రచికిత్స తర్వాత వెంటనే నడవగలరని నమ్మడంకష్టమని,ఎండోస్కోపిక్ విధానాల ప్రయో జనం అదేనని అన్నారు. ఇది రోజువారీ శస్త్రచికిత్స లుగా సులభంగా చేయవచ్చునాని చెప్పారు. ఇవి భారతదేశంలో కొన్ని కేంద్రాలలో మాత్రమే అందుబాటులో ఉన్న తాజా మరియు అత్యాధు నిక శస్త్రచికిత్సలలో ఒకటి. ఈ చికిత్స ఎన్నుకోవ డం గురించి అవగాహన పెంచడం చాలా ముఖ్య మని అన్నారు. తద్వారా చాలామంది వారి వెన్ను ముక సమస్యలకు మెరుగైన వైద్య పరిష్కారాలను పొందగలగుతారని పేరుకొన్నారు. స్టార్ హాస్పిటల్స్ లోని అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సెంటర్ సరికొత్త ఎండోస్కోపిక్ టెక్నాలజీని ఉపయోగించి అధునాతన వెన్నెముక సంరక్షణను అందిస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబివిలో కాంట్రాక్టు ఉద్యోగాలకు ఆహ్వానం

## జిల్లా విద్యాధికారి రేణుకా దేవి



**వికారాబాద్‌జిల్లాబ్యూరో,ఆగస్టు22(జనంసాక్షి):** వికారా బాద్ జిల్లాలోని 18 కేజీబీవీ లలో కాంట్రాక్టు పద్ధతి ద్వారా పని చేస్తూ, బదిలీలు కోరుకుంటున్న ఎస్ ఓ. పిజిసిఆర్‌టి. సిఆర్‌టి. పిఈటి. ఏఎన్ఎం. అకౌంటెంట్ లను ఇతర కేజీబీ వి లకు బదిలీలు జరుపుటకు గాను రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ గారి ద్వారా ఉత్తర్వులు అందినాయి. https://schooledu.telangana.gov.in/ISMS/ website ద్వారా ఆన్లైన్ లో కొత్త జిల్లాల ప్రాతిపదికన జరుగు ఈ ప్రక్రియ ద్వారా, రెండు సంవత్సరాలు ఒకే కేజీబీవీ లో సర్వీస్ పూర్తి అయిన ఎస్‌ఓ. పిజిఆర్‌సిటి. సిఆర్‌టి. పిఈటి. ఏఎన్ఎం. అకౌంటెంట్. లు లబ్దిపొందనున్నారు. ఈ ప్రక్రియ 22.08.2024 నుండి ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణతో మొదలుకొని 05.09.2024 న కొత్తగా బదిలీలు పొందిన కేజీబీవీ లలో కాంట్రాక్టు పద్ధతిన ప్రవేశించడం ద్వారా ముగుస్తుందని జిల్లా విద్యాశాఖాధికారిణి రేణుక దేవి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సమస్యలను సత్వరమే పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలి: కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్



**శంషాబాద్, ఆగష్టు22(జనంసాక్షి):** శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామపం చాయతీ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్ కాం గ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని తన నివాసంలో కలిసి పాలమా కుల గ్రామప ంచాయతీలోని పలు వార్డులో అభివృద్ధికి నిధులు కేటాయి ంచాలని కోరారు. గ్రామ పంచాయతీలో నీటి సమస్యపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందిస్తూ వెంటనే నీటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపి వెంటనే పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని తెలి పారు. కార్యక్రమంలో శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ అలీ, కాం గ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఆహమద్ అలీ, మనోజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రుణమాఫీపై మాట్లాడటం సిగ్గుచేటు



**మొయినాబాద్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో రైతుల పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులకుమాట్లాడే నైతిక అర్హత లేదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు గురువారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ ను ఆయన సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రెండు దాకాలుగా ప్రభుత్వాన్ని కొనసాగించిన ఈ నాయకులే అప్పట్లో రైతులు వరి వేస్తే రైతులకు ఊరే అన్న వారు ఇప్పుడు రైతుల పట్ల మాట్లాడే అర్హత లేదని పేర్కొన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు నాలుగు దాకాలుగా కనీసం తీసుకున్న రుణాలు మాఫీ చేయకుండా వడ్డీలు మాఫీ చేసుకుంటూ వచ్చారని సూచించారు తెలంగాణ రాష్ట్రంలో రైతులు అప్పుల బాధతో మరణిస్తే కనీసం పరామర్శించే దిక్కు లేకపోయిందని విమర్శించారు అదే పక్క రాష్ట్రాలలో రైతులు మరణిస్తే వారికి పర్యాయంగా 2 లక్షల రూపాయలు అందించారని తెలంగాణలోని రైతులు ఏం పాపం చేశారో చెప్పాలని విమర్శించా రూ.. తనిక రాష్ట్రంగా తెలంగాణను అప్పగిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం 15లలో లక్ష రుణమాఫీ కూడా చేయకుండా రైతులను మోసం చేసి ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు రుణమాఫీలో 2 లక్షలకు పైగా ఉంటే వారికి కాలేకపోలేదని అదేవిధంగా కొందరికి ఇతర సమస్యల వల్ల కాలేదని అలాంటి వారిని పట్టుకుని రుణమాఫీ ఏదీ అని అడగడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వము రుణమాఫీ కాని వారి కోసం రాష్ట్రం లో అధికారులకు వెంటనే రుణమాఫీ కాని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు ఇలాంటి మంచి పనులు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కాంగ్రెస్ అభివృద్ధిని చూసి విమర్శలు చేయడం తగదని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అండగా ఉంటూ అందరినీ ఆదుకుంటుందని గౌరీ సతీష్ పేర్కొన్నారు ఇకనైనా మంచి పనులకు అందరూ సహకరించి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్ ఎస్ యు ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ ఎంఎస్ యుఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ నాయకులు శేఖర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కీచకులపై కుంచె ఎత్తిన చిత్రకారుడు రాము



**ఎల్బీనగర్, ఆగష్టు22,(జనంసాక్షి):** సమాజంలో కొందరు చీదపురు గుల్లా తయారయ్యి వావి వరుసలు మరిచి సభ్యసమాజం తలది ంచుకు నేలా దేశం పరువు తీసేలా కన్న వారికి అయిన వారికి కళంకం కల్గించే సంఘటనలకు పాల్ప డుతూనే ఉన్నారు. దేశంలో మహి ళలపై జరుగుతున్న ఈ అత్యాచారాలు హత్యలు హింస ఆకృ త్యాలపై హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ సీనియర్ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము వినూత్నంగా తన కుంచె మరియు పెన్సిల్ ద్వారా చిత్రాలను రూపొందించి తన నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా చిత్రకారుడు రాము మాట్లాడుతూ గతంలో జరిగిన అత్యాచారాలు, హత్యలు మరువకముందే ఇటీవల కోల్ కత్త లో డాక్టర్ మౌ మిత దెబ్ నాథ్ పై జరిగిన అత్యాచారం హత్యపై చలించి చిత్రకారుడు గా సందేశాన్ని నిరసనను వ్యక్త పరచాలని ఇలాంటి దాడులు హత్యలు మహిళలపై జరగకుండా ఆయా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాను అన్నారు.

# రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకుల ధర్నా



**కుత్బుల్లాపూర్,ఆగస్టు22(జనంసాక్షి) :**రాష్ట్ర మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు లా ఆదేశా లతో గురువారం దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద టిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అమరవీల స్థూపానికి పూలమాలవేసి అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రేషన్ కార్డు తదితర సాంకేతిక లోపాలను చూపిస్తూ రుణమాఫీ చేయకుండా తాత్సారం చేస్తున్నారని వారు ఆరోపించారు. బౌరంపేట లోని సహకార సంఘం బ్యాంకులో మూడు కోట్ల రుణమాఫీ చేయవలసి ఉండగా కేవలం నాలుగు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రుణమాఫీ చేసినట్లు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. కేవలం తూతూ మంత్రంగానే రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతున్నట్లు వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ చెందిన ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ,పార్క్స్ డైరెక్టర్లు ,రైతు సంఘాల నాయకులు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు ,మహిళా నాయకురాలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి రైతుల ఖాతాలో రైతుబంధు వేయాలి

## మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్



**మర్పల్లి,ఆగస్టు22(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఎలాంటి ఆంక్షలు లేని రుణమాఫీని చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్ పేర్కొన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం రైతులకు మద్దతుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను అమలు అమలు చేయాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతలో లక్షలోపు రుణాలు, రెండో విడతలో లక్ష యాభై లోపు, మూడో విడతలో రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసి మండలంలో మొత్తానికి 40 శాతం మంది రైతు రుణమాఫీ కూడా చేయలేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా పంట రుణాలు తీసుకున్న ప్రతి ఒక్క రైతులకు మాఫీ చేయాలన్నారు. రైతులకు రైతుబంధు నిధులను వెంటనే ఖాతాలో జమ చేయాలని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి హాములు చేయాలని, లేనియెడల బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తూనే ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, బంటు రమేష్, అశోక్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గఫార్, గౌస్, పిఎసిఎస్ డైరెక్టర్ యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



**కొడంగల్ ఆగస్టు22(జనం సాక్షి):**–కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తుందని దానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం రోజు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిఆధ్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థలఎమ్మెల్సీనవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణాలు మాపి చేస్తామని డిసెంబర్ 9 న అమి ఇస్తే కాంగ్రెస్ పార్టీని నమి ఓట్లు వేస్తే కేవలం ఆగస్టు 15 వరకు మూడు విడతలుగా 30% రుణలు మాఫీ చేసి రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు.ముఖ్యమంత్రికి అంబేద్కర్ చౌరస్తా నుండి సవాలు విసురుతున్న కొడంగల్ రా! మేము వస్తాం ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేస్తాం ఎంత మందికి రుణమాఫీ అయింది, ఎంతమందికి కాలేదు, ఇంకా ఎంతమందికికావాలో తేల్చుకుందాం అన్నారు.అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ చేసే వరకు ప్రభుత్వా విడిచే ప్రసక్తి లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింఛన్ 2000 వికలాంగులకు 4000 ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 4000 నుంచి 6000ల వరకు పెంచుతామని,కళ్యాణ లక్ష్మి బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇస్తే మేము అధికారంలోకి వస్తే ఒక లక్ష రూపాయలు తులం బంగారం మహిళకు 2500 ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ గత కేసీఆర్ ఇచ్చిన 2000 పింఛన్, లక్ష 116 కళ్యాణ లక్ష్మిఅమలు అవుతున్నాయని గుర్తు చేశారు.కొడంగల్ నియోజకవర్గం దుద్యల్ మండలంలో పోలేపల్లి,హకిం పెట్, లగ చర్ల,లోట్టి బాండ తాండ, పులిచెర్ల తండా గ్రామాలలో 3000 ఎకరాల భూమిని ఫార్మా కంపెనీ ఎంపిక చేయడానికి ప్రభుత్వము పూనుకున్నదని ఒకవేళ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తే కొడంగల్ నియోజకవర్గంలోని పొల్యూషన్ ఎక్కువ కావడంతో పాటు పంటలు పండవు, త్రాగడానికి మీరు కూడా కలుషితం అవుతాయి. కొడంగల్ మండల మొత్తం కాలుష్యంతో స్మశాన వాటికగా మారుతుంది అన్నారు.భూ బాధిత రైతులకు భూముల కోల్పోకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరము అంబేద్కర్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు రైతులకు రుణమాఫీ చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్తూ స్థానిక కొడంగల్ పోలీస్ స్టేషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల మాఫీ చేయనందుకు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.అక్కడి నుండి తాహసిల్దార్ కార్యాలయానికి బయలుదేరి తాహసిల్దార్ కు మెమొరండా అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కోట్ల మైపాల్,కోట్ల యాదగిరి,చాంద్ పాషా,విష్ణువర్ధన్ రెడ్డి,నారాయణ రెడ్డి, రాఘుపతి రెడ్డి,మడిగె శ్రీను,నరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఎండికి వినతి పత్రం అందజేత



హైదరాబాద్సిటీ,ఆగస్టు22(జనంసాక్షి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ ఎ అశోక్ రెడ్డికి అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు. అల్వాల్ డివిజన్కు సంబంధించి పెండింగ్లో ఉన్న మురుగు కాలువలు, నీటిపారుదల పనుల గురించి తెలియజేసారు. సీవరేజీ లైన్ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎండీ కి వివరించి తదనుగుణంగా పనులు మంజూరు చేయాలని కోరారు.

# మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం

## కాంగ్రెస్ సీనియర్ నాకుయకులు పేరి రాజేందర్ రెడ్డి



**యాలాల, అగస్టు22(జనంసాక్షి):**మృతుని కుటుంబ సభ్యుల కు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి మనోధైర్యం కల్పించారు.గురువారం యాలాల మండల కేద్రంలో గడ్డమీది నరేందర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు మారుతి, ఉపాధ్యక్షులు శేఖర్, కట్టకడి భీమమ్మ, పాకిరప్ప, మ్యారది శేఖర్, ఉప్పలి నర్సిములు, మలిగేరి శివ కుమార్, ఉప్పరి నర్సిములు, బాలు, తదిత రులు పాల్గొన్నారు.

# నేడు దేవర యంజాల్ పరిధిలో విద్యుత్ అంతరాయం



శామీర్పేట,(జనంసాక్షి): నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏఈ సురేందర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేవర యంజాల్ విద్యుత్ సబ్ స్టేషన్ లో 11కేవీ కొత్తపేట్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు దేవరయంజాల్ వై జంక్షన్ నుంచి ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఉన్న గోదాములకు, వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈఎంఆర్ఐ మెయిన్ గేట్ నుంచి కొంపల్లి బ్రిడ్జి వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని శామీర్పేట, విద్యుత్ ఏఈ కోరారు.

# ఘనంగా ముగిసిన శ్రీరాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు



**శామీర్పేట,(జనంసాక్షి) :** శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. తూముకుంట శ్రీ గాయత్రి మహా క్షేత్రం లో ఆలయ వ్యవస్థాపకులు, రాఘవేంద్ర స్వామి ఉపాసకులు, వాక్ బ్రహ్మ శిష్య జనోద్ధారక డాక్టర్ ఎస్ వి ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ పూజలు నిర్వ హించారు. గురువారము శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్తరాధనలో భాగంగా ఉదయం నిర్మాల్య విసర్జన, ఫలపంచామృత అభిషేకము, పాద పూజ, కనకాభిషేకము, తులసి అర్చనహస్తోదకం, పల్లికి సేవా, రథోత్సవం, అష్టావధాన సేవ, మధ్యాహ్నం కూష్మాండ బలి, మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం వితరణ చేశారు. భక్తులు అన్న ప్రసాదం స్వీక రించారు. మండలంలోని భక్తులతోపాటు నగరానికి చెందిన వ్యక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.